శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

- జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి



**సంగం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. సంగం పోలీస్‌స్టేషన్‌ను ఎఎస్‌పి హిమవతితో కలిసి వార్షికతనీఖి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మండలంలో రోడ్డు ప్రమాదాలు, కాలువలో పడి చనిపోయే వారి సంఖ్య అదికంగా ఉందని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి పది వేల రూపాయాలు జరిమానా విదించనున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పకుండా హెల్మట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అదికంగా జరిగే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి నివారణకు చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో చికెన్‌వేస్టు నివారణకు ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొబైల్ హంట్ ద్వారా అనేక పోన్లు రికవరీ చేశామని అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి, సిఐ రవినాయక్, ఎస్ఐ నాగార్జునరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# కోట్ల రూపాయల నిధులతో రూరల్ అభివృద్ధి- ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త** కోట్ల రూపాయల నిధులతో రూరల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నామని ఎంపీ, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో రూ.40 కోట్ల మేర నిధులు మంజూరు చేయించి రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. రూరల్ నియోజకవర్గంలోని 28వ డివిజన్ పోస్టల్ కాలనీ మూడో వీధిలో సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు స్వార్ధ రాజకీయాలు తెలియవని, నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేయడం తన జీవిత ఆశయమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రూరల్‌లో తనను గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. వైసీపీ పాలనలో సంక్షేమంతో పాటే అభివృద్ధి సైతం పరుగులు తీస్తుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 28వ డివిజన్ ఇన్‌ఛార్జి మదన్ మోహన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తాళ్లూరి అవినాష్, డాక్టర్ షేక్ సత్తార్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ మొబినా, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్‌రెడ్డి, షేక్ రియాజ్, శ్రీకాంత్‌రెడ్డి, పాలకుర్తి రవికుమార్, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి



**కోవూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** అనాధశ్రమంలో చదువుతున్న విద్యార్ధులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని రాయలసీమ ట్రాన్స్ జండర్ కమీటి అద్యక్షులు హాసినినాయక్ సూచించారు. కోవూరు మండలం నందగుంట గ్రామంలోని న్యూలైఫ్ అనాధశ్రామంలో గురువారం ట్రాన్స్‌జండర్ కావ్య జన్మదిన వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు తమ సంస్ధ ఆద్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతునే వున్నామని అన్నారు. ఇటువంటి తల్లిదండ్రులులేని అనాధలను అక్కున చేర్చుకొని వారికి విద్యాబుద్దులు అందిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని అన్నారు. ఈ సందర్బంగా చిన్నారుల మద్య కేకు కట్ చేసి వారికి స్వీట్లు, నోట్‌పుస్తకాలు పంపిణి చేశీరు. ఈకార్యక్రమంలో కమీటి సభ్యులు సమీరా, రవిశ్రేణి, దిలీప్, తదితరులున్నారు.

# ప్రజాగ్రహంతో వైసిపి కనుమరుగు



వింజమూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త: ప్రజలకు సేవ చేయడమే మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నైజమని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. గురువారం పంచాయతీ పరిధిలోని గంగమిట్ట, అశోక్ నగర్ ప్రాంతాల్లో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వికాస్ హరికృష్ణ సారధ్యంలో 'బాబుతో నేను' కార్యక్రమాన్ని నిర్వహించారు గంగమిట్ట, అశోక్‌నగర్ ప్రాంతాలకు వెళ్ళి కరపత్రాలను అందజేసి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ కరపత్రాల్లోని ఫోన్ నెంబర్‌కు మిస్డ్‌కాల్ చేయించారు. ఈసందర్భంగా పరిశీలకులు వికాస హరికృష్ణ, గొంగటి రఘునాధరెడ్డిలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధే తన ధ్యేయంగా పనిచేశాడన్నారు. అలాంటి నాయకుడిపై ప్రస్తుత ముఖ్యమంత్రి జగనో్మహన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. బాబు 45 ఏళ్ళ రాజకీయ ప్రస్తానంలో ఎంతో మంది పలు రకాల కేసులు పెట్టారని ఏ ఒక్కటి నిరూపించలేకపోయారన్నారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉండి ప్రజలకోసమే చంద్రబాబు పనిచేశారన్నారు. ఆయన ఊపిరి, ఆలోచన ప్రజలకోసమేనన్నారు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచించే గొప్ప నాయకుడన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్‌చేశారే గానీ ఇప్పటికీ ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారన్నారు. ప్రభుత్వం ఆరోపిస్తున్న విధంగా 371కోట్లు దారి మల్లించారని చెబుతున్నారని కానీ ఆడబ్బు ఎక్కడకు వెళ్ళాయో నిరూపించలేదన్నారు. ఏ కేసులో అయినా ఆధారం చూపి అరెస్ట్ చేస్తారని కానీ స్కిల్‌డెవలప్‌మెంట్‌కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబును అరెస్ట్ చేసి ఇప్పుడు నిధులు మల్లింపుపై విచారణ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు తాను నిద్రలేచిన తర్వాత తొలి ఆలోచన, నిద్రపోయేముందు చివరి ఆలోచన రాష్ట్రాభివృద్ధే నన్నారు. ప్రజల కష్టం విలువ తెలిసిన మనిపై నేడు ప్రభుత్వం నిందలు వేస్తూ మంచితనానికి మచ్చ వేయాలని ప్రయత్నిస్తుందన్నారు. ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపిని ప్రజలే కనుమరుగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గూడా నరసారెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు మంచాల శ్రీనివాసులునాయుడు, గురజాల వాసునాయుడు, షేక్ మహబూబ్‌బాషా, షేక్ అబ్దుల్‌నబి, చావా మహేంద్ర, చెన్నుపాటి మాల్యాద్రి, బాస్యం ఎరుకలనాయుడు, ఏగినేని శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, షేక్ మస్తాన్‌వలి, షేక్ బాదుల్లా, పాములపాటి మాల్యాద్రి, ఆరికొండ శ్రీనివాసులు, పెద్దేటి చెన్నయ్య, జనసేన యువత షేక్ ఇమ్రాన్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**బిట్రగుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి జాతీయ రహదారి సమీపాన బుధవారం రాత్రి కాకర్ల దేవేంద్ర (22) అనే యువకుడు రాజమండ్రి నుండి చిత్తూరుకు మోటారుసైకిల్‌పై వెళ్తూ నిద్ర మత్తులో స్తంభాలను ఢీకొని పడి దుర్మరణం చెందినట్లు బిట్రగుంట పోలీసులు తెలిపారు. మృతుడు చిత్తూరు జిల్లా కదిరిపల్లి గ్రామానికి చెందిన వాడని వారు చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసును ఎస్ఐ శేఖర్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు.

# కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి విశేష హోమాలు





పెంచలకో(రాపూరు), సెప్టంబరు28ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలలో బాగంగా మూడవ రోజైన గురువారం ఉదయం స్వామి వారికి విశేష హోమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి చతుస్ధానార్చన, విశేష హోమాలు, సాయంత్రం చతుస్ధానార్చన, వేధ ప్రభంద పారయణాలు, విశేష హోమం నిర్వహించారు. స్వామి వారికి నిర్వహించిన ఈ పవిత్రోత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్యస్వామి, లతో పాటు అర్చక స్వాములు శశి స్వామి, వినోద్ స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి తదితరులు పర్యవేక్షించారు.

# అర్బన్ తహాశీల్దార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం



**నెల్లూరు, సెప్టెంబరు28 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక రైల్వేఫీడర్‌రోడ్డులోని అర్బన్ తశీల్దార్ కార్యలయంలో గురువారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని పాతఫైల్స్ ఉంచే గదిలో ఒక్కసారిగా పొగలు రావటంలో సిబ్బంది అప్రమత్తమై కార్యాలయం నుండి బయటకి పరుగులు తీసారు. అనంతరం పక్కనే ఉన్న ఆగ్నిమా పక శాఖ కార్యాలయానికి సమాచారాన్ని అందించటంతో తక్షణం స్పందించిన సిబ్బంది సకాలంలో తహాశీల్దార్ కార్యాలయానికి చేరుకుని మంటలను అదుపుచేవారు. ఈ లోపు కార్యాలయంలోని కొద్దిమేర ఫైళ్లు, ఫర్నీచర్ అగ్నికి ఆహుతైయ్యాయి. ప్రాణ నష్టం, భారీ ఆస్తినష్టం జరగక పోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే విద్యుత్ షాట్‌సర్క్యూట్ వల్లనే మండలు వ్యాపించాయని సిబ్బంది తెలిపారు.

**ఆస్తినష్టం జరగలేదు :** తహాశీల్దార్ నిర్మలానంద బాబు అర్బన్ తాశీల్దార్ కార్యాలయంలో జరిగినఅగ్ని ప్రమాదంపై తాశీల్దార్ నిర్మలానందబాబ ప్రభాత వార్తతో మాట్లాడారు. విద్యుత్‌షాట్‌సర్క్యూట్ వల్లనే ప్రమాదం సంభవించిందన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో అనేక విలువైన ఫైళ్లు కాలిపోయాయని, భారీ ఆస్తినష్టం సంభవించిందన్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. రేషన్ కార్డులు మంజూరు చేశాక ఫైలింగ్‌కోసం భద్రపరిచిన ధరఖాస్తులు, డిస్‌పోస్ చేయ్యాల్సిన పాత పేపర్స్‌ఉన్న గదిలో ఈ ప్రమాదం జరిగిందని, ఆస్తి నష్టం జరుగలేదని స్పష్టంచేశారు. సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# రిలే నిరసన దీక్ష విజయవంతానికి సహకరించండి



**చేజర్ల , సెప్టెంబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్లలో మాజీముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శుక్రవారం ఉదయం 9గంటలకు జరగనున్న రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి కోరారు. రిలే నిరాహారదీక్ష నిర్వహించనున్న చేజర్లలోని రామాలయం సమీపాన స్థల ప్రాంగణాన్ని గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. కాగా మండల టిడిపి సీనియర్ నాయకులు రావి పెంచలరెడ్డి నివాసంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లడుతూ చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ నిరసనగా చేపడుతున్న పోరాటంలో టిడిపి నాయకులు, అబిమానులు, కార్యకర్తలతోపాటు జనసేన, సిపిఐ, సిపిఎం నాయకులు కార్యకర్తలను కూడా కలుపుకుపోయే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. జిల్లా స్థాయి నుండి టిడిపి జనసేన పార్టీ, సపిఎం, సిపిఐ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా భారీగా నాయకులు, మహిళలు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. రిలే నిరసన దీక్షను అందరూ కలసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వేలూరు కేశవచౌదరి, మోదేపల్లి నవకృష్ణచౌదరి, అచ్చాల నారాయణరెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, మోదేపల్లి పెంచలనాయుడు, షేక్ మస్తాన్ గుత్తా హాజంత్‌నాయుడు, ఉడతా పెద్ద హజరత్తయ్య, ఆరెద్దుల రామకృష్ణ, నారాయణరెడ్డి, సోమవరపు హజరత్తయ్య, జనసేన నాయకులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్టోబరు 2 నుండి పాదయాత్రలు



**కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** సిపియం పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై అక్టోబరు 2వ తేది నుండి రామాయపట్నం పోర్టు నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలిపారు. సిపియం పార్టీ కార్యాలయంలో గురువారం పాదయాత్ర రూట్‌మ్యాప్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడారు. ఈ పాదయాత్రను సిపియం పార్టీ రాష్ట్ర నాయకులు ప్రారంభిస్తారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకుండా, కొత్త పరిశ్రమలు స్థాపించకుండా, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేయడంతో లక్షల మంది కార్మికులు వీధిన పడ్డారన్నారు. దీనివల్ల నిరుద్యోగం పెరిగిందన్నారు. బిజెపి 9 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని విమర్శించారు. ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకుందన్నారు. అభివృద్ధి మాత్రం కనపడటం లేదన్నారు. పట్టణాలు, పల్లెలు అభివృద్ధికి ఆమడ దూరంలో వున్నాయన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజలకు వున్న ఇబ్బందులు తెలుసుకుంటామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ పాదయాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబరు 2వ తేదిన ప్రారంభమయ్యే పాదయాత్ర ఉలవపాడు, గుడ్లూరు, కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, కొండాపురం, కలిగిరి, జలదంకి మండలాల మీదుగా 9వ తేదిన కావలికి చేరుతుందని తెలిపారు. కావలి నుండి కొన్ని మండలాల మీదుగా 13వ తేది నెల్లూరులో జరిగే బహిరంగ సభతో ముగిస్తుందన్నారు. ఈ పాదయాత్రను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. సిపియం నాయకులు ఎస్.వెంకయ్య, పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం, బి.కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికోసం సంఘటితంగా పోరాడాలి



**నెల్లూరు, సెప్టెంబరు28 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రాభివృద్ధి, ప్రజా రక్షణకోసం రాష్ట్రంలోని ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు అన్నీ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు నగరంలోని స్ధానిక సంతపేటలోని సిపి ఐ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యను కలిసి వారి మద్దతుకు కోరారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతు రాష్ట్రాభివృద్దే ద్యేయంగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారని, ప్రతి పక్ష నాయకునికే ఇంత దయనీయ పరిస్థితి ఏర్పడితే ఇక సామాన్యప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధమౌతుందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని దీనిని అంతమెందిచాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతు వైకాపా ప్రభుత్వంలో సామాన్యులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అరాచక ప్రభుత్వాన్ని ఎదిరించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం, వారి ఆర్ధికమూలాలు దెబ్బతీసేలా చేయటం దారుణమన్నారు. వీటిని రాష్ట్రంలోని అన్నీ పార్టీలు ఏకమై వ్యతిరేఖించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని, అయితే పొత్తులపై తమ అధినాయకత్వంతో చర్చించిన పిదపనే తమ వైఖరి వెల్లడి స్తామని తెలిపారు. తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సిపిఐ నాయులు సిరాజ్, అరిగెల నాగేంద్రసాయి పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా 128 వ జయంతి



బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : సామాజిక సమరసతావేదిక ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెంలోని సత్యాన్వేషణ ధ్యాన మందిరంలో కవి కోకిల గుర్రం జాషువా 128 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలదాసరులు అనే రామాజనుచార్యుల సాంప్రదాయానికి చెందిన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమ వేదిక అధ్యక్షులుగా నరసింహామూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి రాయపూడి శరత్‌బాబు గండికోట సుధీర్, ఇనుగూరు సుబ్బారావు జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రురం జాషువా కవి కులానికి చేసినటువంటి సేవలను కొనియాడారు. మన సమాజంలో అణగారిని ప్రతి సందర్భంగా ఆదుకున్నది అగ్రవర్ణాలు వారిని, మన జిల్లాలో సామాజిక సమరసతాకోసం ఎంతో మంది మహనుభావులు కృషి చేసినట్లు తెలిపారు. ఏనుగు పట్టాభిరామిరెడ్డి, పొణకాకనకమ్మ, అమరజీవి పొట్టి శ్రీరాములు,వెన్నలకంటి రాఘవయ్య, ఇలాంటి మహానుభావులని అన్నారు. కులమతబేధాలు మరచి అందరికి విద్యను సమానత్వాన్ని అందించారని వారు పేర్కున్నారు. వారి అడుగుజాడలలో మనం అందరం నడవాలని అన్నారు. ఈకార్యక్రమంలో గుబ్బా లక్ష్మణ్, బట్ట యానాదయ్య, గుంజి నాగభూషణం, తదిరులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా గుర్రం జాషువా రచించిన హరిచంద్రనాటక పద్యాలను విశ్రాంత ఉపాధ్యాయులు కొండయ్య, చక్కగా పాడి వినిపించారు అలాగే గోపాలకృష్ణయ్య స్కూల్ విద్యార్థులు జాషువా పద్యాలని వినిపించారు. మాలదాసులైన చెన్నయ్య ని అశోక్ ని తేజాని ఘనంగా సన్మానించారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో అర్హత పొంది లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు




**కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో అర్హత పొంది లక్షల మంది నేడు ఉద్యోగాలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో నియోజకవర్గ స్థాయిలోని గౌడ సంఘం నేతలు, టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాలేపాటి కూర్చున్నారు. అనంతరం మాలేపాటి మాట్లాడారు. చంద్రబాబునాయుడుని 20 రోజులుగా జైలులో వుంచారని తెలిపారు. ఆయన అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ తాము 15 రోజులుగా శాంతియుతంగా రిలేనిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమంలో అర్హత పొంది ఈ రోజు లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. నిన్న నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్శిటీకి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. సాక్షాత్తు జగన్మోహన్‌రెడ్డి మేనత్త స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు వైస్ ఛాన్సలర్‌గా వుంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. అటువంటి కేసులో చంద్రబాబుని జైలుకు పంపించడం జగన్ సైకో ఇజానికి నిదర్శనమన్నారు. ఇటువంటి కక్ష సాధింపు సియంని రాష్ట్ర ప్రజలు ఇప్పటి వరకు చూడలేదని ఇకపై కూడా చూడబోరన్నారు. దగదర్తి విమానాశ్రయం భూముల్లో ఈ రోజు కూడా గ్రావెల్ అక్రమంగా తరలించడం ఎంతవరకు సమంజసమని స్థానిక ఎమ్మెల్యేపై మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి నమ్మిన బంటుగా వుంటున్న గౌడ సంఘం వారంటే తనకెంతో ఇష్టమన్నారు. వారికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైనా వెన్నంటే వుంటానని వారికి హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గం నుండి ఈ రిలేనిరాహారదీక్షకు భారీ సంఖ్యలో తరలివచ్చిన గౌడ సంఘ నాయకులకు, సోదర, సోదరణీమణులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీక్షలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ తమకు జరుగుతున్న అన్యాయాలపై ఏకరవు పెట్టారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో తమకు ఒరిగిందేమి లేదని, అన్ని విధాల అంధకారంలోకి నెట్టిన ఏకైక ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్



**కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్ అని పలువురు వక్తలు తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఉదయగిరి రోడ్డులోని భగత్‌సింగ్ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జలదంకి ఎంఇవో శ్రీధర్, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. భగత్‌సింగ్ అంటే దేశభక్తికి, శౌర్యానికి, పరాక్రమానికి, త్యాగానికి మారుపేరు అని కొనియాడారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు భరతమాత బానిస సంకెళ్లు తెంచడానికి ఉరి కొయ్యను ముద్దాడిన దేశభక్తులని తెలిపారు. వారి త్యాగాన్ని దేశం మరువలేదని తెలినారు. యువత వారి దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి, దేశ పురోభివృద్ధికి పాటుపడాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కోవూరు విద్యార్థినులు



కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు స్కూల్ గేమ్స్‌కు సంబంధించి బాక్సింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎన్. హర్షిణి, బి. రక్షిత, జి. వైజయంతి, ఏ. జగతి సింగ్, బి. ప్రవళిక, వి. సోనీలు ఈ బాక్సింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి అక్టోబర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక రాణి తెలిపారు.

## నేడు రాపూరు మండలంలో ఇంటింటికి కాంగ్రెస్

**రాపూరు, సెప్టెంబరు28ప్రభాతవార్త:** జాతియ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాపూరు మండలంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేత పంటా శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు కోటూరుపాడు, 12 గంటలకు నవాబు పేట గ్రామంలో మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు

## ఇంటిపైనుండిపడి వ్యక్తికి గాయాలు

మనుబోలు, సెప్టెంబర్28, ప్రభాతవార్తః స్తానిక కోదండరామపురం అరుందతీవాడలో బుధవారంరాత్రి పక్కాగృహం పైకప్పుకూలి దానిపైనుండి కిందపడి గుంటా మల్లి అనేవ్యక్తికి స్వల్పగాయాలైనాయి. వర్షం కురస్తుండడంతో పట్ట కప్పేందుకు ఇంటిపైకెక్కాడు. పాడుబడిన సిదిలావ్య స్తకు చేరిన శ్లాబు కూలిపోయింది. దీంతో మల్లికి ఎడమచేయి విరిగి స్వల్పగాయాలైనాయి. 1986వ సంవత్సరంలో అప్పటి ప్రదానమంత్రి ఇందిరాగాంది ఇచ్చిన స్తలంలో అప్పటి సి.ఎం ఎన్.టి.రామారావు కట్టిచ్చిన ఇళ్ళు సిదిలదశకు చేరుకున్నాయిని బాదితుడి బార్య కీర్తి తెలిపారు. అరుందతి వాడలో ఇలాంటి ఇళ్ళు చాలావున్నాయని వీటి స్తానంలో జగనన్న ఇళ్ళు మంజూరుచేస్తే ఇళ్ళు నిర్మించుకుంటామని అరుందతీయులు తెలిపారు. అలాగే ఇరుకు ఇళ్ళలో పలు కుటుంబాలు నివసిస్తు జగనన్న ఇళ్ళకు నోచుకోక విలవిలలాడుతున్నారని వారికి ఇళ్ళ స్తలాలు మంజూరుచేయాలని ఆకాలని ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

## పాముకరచి కోలుకుంటున్న సి.పి.ఎం నాయకుడు



మనుబోలు ,సెప్టంబర్ 28, ప్రభాతవార్త ః మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన సి.పి.ఎం పార్టీ నాయకుడు తలారి దేవదానం పాము కాటుకుగురై మెరుగైన చికిత్స పొంది ప్రాణాపాయంనుంచి బయటపడ్డాడు. ఇటీవల పొలంలోకి వెళ్ళిన దేవదానంను నాగుపాము కాటువేసింది. వెంటనే దానంను హుటాహుటిన నెల్లూరు రామచంద్రారెడ్డి ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ మెరుగైన చికిత్స లబించి దేవదానం కోలుకుకున్నట్లు ఆయన బందువులు తెలిపారు.

## వైసిపిని నమ్ముకుంటే రాష్ట్రం సర్వనాశనమే

**కలిగిరి శప్టెంబర్28, ప్రభాతవార్త :** వైసిపి పార్టీని నమ్ముకుంటే రాష్ట్రం సర్వ నాశనమై పోతుందని తెలుగు దేశం నాయకులు ఆరోపించారు. బుదవారం కలిగిరిలోని టిడిపి కార్యాలయంలోని రిలేనిరాహార ధీక్షల్లో వరికుంటపాడు టిడిపి నాయకులు ధీక్షల్లో పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అమరావతిలో లేని రింగ్‌రోడు అలైన్‌మెంట్ పనుల్లో అవినీతి జరిగిందంటూ వైసిపి నాయకులు ఉద్దేశ్యపూర్వకంగా నారా లోకేష్‌బాబును కేసులో ఇరికించారన్నారు. అదేవిదంగా స్కిల్ డెవలప్ మెంట్‌కేసుల్లో అవినీతి జరక్కపోయినా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని జైల్లోపెట్టి అక్రమ కేసుల్లో ఇరికించారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఐదారు మాసాలు ఆగితే వైసిపిని ప్రజలు ఇంటికి పంపేందుకు శిద్దంగా ఉన్నారనే విషయం వైసిపి నాయకులు, వైసిపి ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గ పార్టీపరిశీలకులు వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ జగన్ను మళ్లీనమ్మితే రాష్ట్రన్ని సర్వనాశనం చేస్తారన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రత్యర్దులపై ప్రతీకార దోరణిలో పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సంద్రా మదు సూదన్‌రావు, సంద్రా వెంకయ్య, గంగవరపు వెంకటేశ్వర్లు, పావులూరి రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ టీడీపీ 3వ వార్డు సభ్యులు ఆర్. నరేంద్ర తండ్రి వెంకటరమణయ్య గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి రమణయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం డీఆర్‌డీఏ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకుడు వెంకట్రావు ఉత్తర క్రియలు సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, వెలగపూడి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, రవికుమార్, విజయ్, వెంకటశేషయ్యలు ఉన్నారు.

## ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తొలి కాన్పు



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పులు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యం లో కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఇనమడుగు గిరిజన కాలనీకి చెందినే గర్భవతి కాన్పు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు , సిబ్బంది పర్యవేక్షణలో ఎటువంటి సిజీరియన్ లేకుండా సుఖప్రసవం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం తల్లీ , బిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ రవిబాబు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఆరోగ్య కేంద్రం లో కాన్పులు కూడా జరుగుతాయని, ఇటువంటి మంచి అవకాశాన్ని గ్రామస్తులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## గడప,గడపలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే టీంలు



**రాపూరు, సెప్టెంబరు28ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా గురువారం రాపూరులో రెండవ రోజు గడప, గడపకు వైద్య సిబ్బంది హాజరై ప్రజలకు వైద్య పరిక్షలను నిర్వంచారు. పట్టణంలో మొత్తం 8 టీంలుగా వైద్య బృందం గడప, గడపక వెళ్లి ప్రజలకు బి.పి, షుగర్ పరిక్షలను, జ్వర పరిక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ లింగమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వైద్య పరిక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారిలో వైద్య సేవలు అవసరమయిన వారిని గుర్తించి అక్టోబర్ 16వ తేదిన నిర్వహించే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో వైద్య పరిక్షలను నిర్వహించేందుకు టోకన్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. నాలుగురోజుల పాటు రాపూరులో ఈ సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వే బృందంలో రాపూరు బిట్ 2 సచివాలయం కమ్యూనిటీ హెల్త్ అఫిసర్ పి.రత్న, ఆరోగ్య కార్యకర్తలు కాంతమ్మ, హరిత, పలువరు ఆశాలు, గ్రామ వాలంటీర్లు పాల్గోన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా 128వ జయంతి




కావలి రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు గురువారం స్థానిక రవి నర్సింగ్ హోమ్‌లో ఘనంగా జరిగాయి. జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా తన ప్రముఖ గబ్బిలం అఖండ కావ్యం ద్వారా కవిత్వాన్ని సామాజిక బాట పట్టించి దళిత, బహుజనులు సామాజికంగా పడుతున్న అణిచివేతలను, దారుణమైన వేధింపులు, అవమానాలను కళ్ళకు కట్టినట్లు చూపించి కన్నీరు తెప్పించారన్నారు. జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ రాజు మరణించి ఒక తార రాలిపోయే, సుకవి మరణించి ఒక తార గగన మెక్క అని కవి గొప్పతనాన్ని చాటిన బహుళ రచనలు చేసిన గుర్రం జాషువా సామాజిక కవులెందరికో మార్గదర్శకులై అమరత్వం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి సుబ్బరాయశర్మ, సభ్యులు హరినారపరెడ్డి, మురళీకృష్ణ, తిరుమల, జానికిరామ్, ప్రసాదరావు, జాన్, హజరత్తయ్య, ప్రభాకర్, కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్న నబీ వేడుకలు



ఉదయగిరి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: మండలకేంద్రమైన ఉదయగిరిలో ముస్లీం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మసీద్‌లో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. మసీదులోని ప్రవక్తలు దైవ సందేశాన్ని ముస్లీం సోదరులకు చదివి వినిపించారు. పండుగ పర్వదినం సందర్భంగా అందరికి మిఠాయిలు పంపిణి చేశారు. అబ్దుల్ ఖార్‌ఖాన్ సావలి తొడిగిన జుబ్బాను ఈ సందర్భంగా భక్తులకు ప్రదర్శించారు. ఈ పండుగను ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో ఆనందోత్సహాల మద్య నిర్వహించారు.

## గుండెని కాపాడుకుందాం




**నెల్లూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం:** రోజు రోజుకు హృద్రోగారులు పెరుగుతున్న తరుణంలో గుండెను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ ఇంటర్ వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు గుండె వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే గుండె వ్యాధులను దాదాపు 50శాతం గుండెపోటు నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు. గుండె పోటు రాకుండా ఉండేందుకు ప్రతిరోజు వ్యాయామం చేయడం, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉంటూ, సహజ సిద్ధంగా పండించిన పదార్థాలను తీసుకోవాలన్నారు. రోజుకు కనీసం 7గంటలపాటు నిద్ర, మానసిక ఒత్తిడికి గురి కాకుండా యోగా, ధ్యానం వంటివి చేయాలన్నారు. మద్యపానం, సిగరెట్, పొగాకు ఉత్పత్తులను వాడకూడదన్నారు. మాంసం, పాలు, కోడిగుడ్లు, అధిక చక్కెర కలిగిన ఆహార పధార్థాలను తీసుకోకూడదన్నారు. చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలు తీసుకోవాలన్నారు. ఏడాదికి ఒకసారైనా గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ గుండె సంబంధిత రోగాలకు అనుభవజ్ఞులైన డాక్టర్లు ఇక్కడి అపోలోలో అందుబాటులో ఉండటమే కాకుండా ప్రపంచస్థాయి వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా అపోలో బీపి, షుగరు, ఈసిజీ పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భవ్యశ్రీని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఉదయగిరి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం కుర్రపల్లి బిసి కాలనీలో వడ్డెర వృత్తి దారుల సంఘం నాయకులు బత్తల నాగరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చిత్తూరు జిల్లా పెనమలూరు మండలం వేణుగోపాల పురం గ్రామంలో ఇటీవల వడ్డెర ముద్దు బిడ్డ భవ్యశ్రీని కొంతమంది దుర్మార్గులు రేప్ చేసి శిరోముండనం చేసి బావిలో పడవేసిన సందర్బంగా ఈకార్యక్రమాన్ని చేపట్టి భవిశ్రీ ఆత్మకూరు శాంతి చేకూరాలని కొవ్వోత్తులు వెలగించి అశ్రునివాళి అర్పించామని అన్నారు. భవ్యశ్రీ మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని భవిశ్రీ తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కాలనీవాసులైన వడ్డెర కులస్తులు తిరుపతి, చిన్న రమణయ్య, రాజా, ఏడుకొండలు, వెంకటరత్నం, కుమారి, వెంకటరత్నమ్మ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**అనుమసముద్రంపేట, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో గురువారం మ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ముస్లిం పెద్దలు, యువకులు, పిల్లలు స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజా రహమతుల్లా నాయెబే రసూల్ దర్గా నుండి జెండాలను చేతపట్టుకొని నారాయే తక్బీర్ అల్లాహు అక్బర్ అనే నినాదాలతో తమ భక్తిని చాటుకుంటూ భక్తికీర్తనలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరి కొండపై ఉన్న బురుజువద్దకు చేసుకొని అక్కడ జెండాను ప్రతిష్టించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని మతపెద్దలు వివరించారు. అక్కడకు వచ్చిన వారికి అల్పాహారవిందును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా స్థానిక ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు సయ్యద్ కరిముల్లా సూఫి, పఠాన్‌అక్రమ్, సయ్యద్ అబిద్, షేక్ నజీర్‌అహ్మద్, షేక్‌బాబు, సయ్యద్ సలీంబాబా, సయ్యద్ జమీల్‌అహ్మద్, సయ్యద్ ఖాజా ఖాదీరుల్ల, సయ్యద్ రషీద్, పఠాన్ ఇబ్రహీం, షేక్ రహమత్‌నవాజ్, ఖాజా రహమతుల్లా, మహ్మద్ షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ సెక్రటరీకి ఘన సన్మానం



**పొదలకూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** పొదలకూరు పంచాయితీ సెక్రటరీగా సుదీర్ఘకాలంగా అంకితభా వంతో పనిచేసి ఈఓపిఆర్‌డిఓగా పదోన్నతి పొంది నేడు బదలీపై వెలుతున్న సందర్భంగా పంచాయితీ సెక్రటరీ అల్లాబక్షును సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చిరునవ్వుతో పలకరించే అధికారి బదలీపై వెలుతుండడం బాధాకరమైన పదొన్నతపై వెలుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నగేష్‌కుమారి, పంచాయితీ సెక్రటరీ చంద్రశేఖర్, వినయ్‌కుమార్, తాటికొండ సురేష్‌బాబు, తదితరులు పాల్గోన్నారు.

## మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోడీని చేసేందుకు పాటుపడాలి



కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పోలింగ్ బూత్ స్థాయిలో పనిచేసి నరేంద్ర మోడీని మళ్లీ ప్రధానమంత్రిగా చేసేందుకు పాటుపడాలని ప్రవాస్ ప్రముఖ్ గిరి గౌడ్ తెలిపారు. బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కావలిలో గురువారం ప్రవాస్ యోజన కార్యక్రమం జరిగింది. కావలి పట్టణ బిజెపి అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గిరి గౌడ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కావలి పట్టణ కమిటీని, బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం గురించి చర్చించారు. అనంతరం గిరిగౌడ్ మాట్లాడారు. పట్టణ కమిటీలు, శక్తి కేంద్రాలు, పోలింగ్ బూత్‌లలో పూర్తి స్థాయిలో అంకిత భావంతో పనిచేసే నాయకులను, కార్యకర్తలను తయారు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరేటట్టు పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పరుసు వెంకటేశ్వర్లు, కామినేని ఉదయలక్ష్మి, తూమాటి తిరుపతిస్వామి, ముంగమూరు వెంకట్‌రెడ్డి, పసుపులేటి సుధాకర్, దేవళ్ళ రాకేష్, పోతురాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలిచ్చారు - గృహనిర్మాణాలు మంజూరు మరిచారు



**వింజమూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీ వాసులకు పట్టాలు ఇచ్చారు కానీ గృహనిర్మాణాల మంజూరు లో అధికారులు అన్యాయం చేశారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కాలనీవాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సొంత ఇంటికల నెరవేర్చడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశ స్థలాలను మంజూరు చేసి జగనన్న కాలనీలు నిర్మించాలని సంకల్పంతో ఉంటే అధికారులు మాత్రం ప్రభుత్వ ఉద్దేశానికి తూట్లు పొడుస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిబికెఆర్ ఎస్టీకాలనీ సమీపంలో ప్రభుత్వం వేసిన లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణం చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ రెండుమూడు కుటుంబాలు కలసి ఒకే ఇంట్లో నివాసముంటున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిర్మిస్తున్న గృహాల నిర్మాణంతో తమకు ఇళ్ళు నిర్మించుకోగలమని ఆశించామని కానీ అధికారులు మాత్రం చుట్టుప్రక్కల అన్ని లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టారని తమ లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టలేదన్నారు. గృహనిర్మాణ శాఖ అధికారులను అడిగితే ప్రభుత్వం లేఅవుట్లకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించలేదని అందుకే నిలిపివేశామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్సీ, ఎస్టీ , బిసి లు అధికంగా ఉండే ఈ లే అవుట్‌లో నిర్మాణాలు చేపట్టాలని వారుకోరారు.

## గాయపడిన వ్యక్తి మృతి

బిట్రగుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త బోగోలు మండలం తాళ్ళూరు చైతన్యనగర్ కాలనీ వద్ద ఈ నెల 13వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో జలదంకి మండలం చామదల గ్రామానికి చెందిన పచ్చారి కృష్ణ (42) గురువారం చెన్నైలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. ఈ మేరకు మృతుడు సోదరుడు పచ్చారి వాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

### జెండాదిబ్బలో వేడుకగా గంధమహోత్సవం



**సంగం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలలో భాగంగా ఘనంగా గంధమహోత్సవం నిర్వహించారు. గురువు హజరత్ ఖ్వాజా అబుల్ ఖైర్‌షాహ్ మొహమ్మద్ ఖాదర్‌భాషా అజీజీ ఖాదరి చిష్టి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. గురువు ఇంటి వద్ద నుండి గంధమహోత్సవం పురవీధులలో శిష్యబృందం ఘనంగా నిర్వహించారు. రాత్రికి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యచరణపై సమావేశం



**సైదాపురం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త** మండల పరిధిలోని రామసాగరం సచివాలయం పరిధిలో ఈనెల 30వ తేదీన జరగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు సంబంధించి ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంరలో రామసాగరం సచివాలయంలో సిబ్బందికి, ఏఎన్ఎంలకు, ఏఎల్‌హెచ్ఓలకు గ్రామ వాలంటీర్లకు గురువారం ముందస్తు కార్యచరణపై సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే క్యాంపును విజయవంతం చేయాలని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో పురుషోత్తం శివకుమార్, వైద్యులు జనార్ధన్, చరిష్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పందుల పెంపకందార్ల నుండి గిరిజనులకు రక్షణ కల్పించండి



**బిట్రగుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామ స్వామిపాళెం గిరిజన కాలనీలో నివసిస్తున్న గిరిజనులకు పందుల పెంపకందార్ల నుండి రక్షణ కల్పించాలని విశ్వనాధం ¬వుపేట గ్రామ సర్పంచ్ గందూరు మంజుల బిట్రగుంట పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. గిరిజన కాలనీలో కోవూరుపల్లికి చెందిన వ్యక్తులు పందులను తీసుకొచ్చి పెంచుతున్నారని తొట్టెలు కట్టి ఆహార పదార్ధాలు అన్ని అక్కడే వేస్తుండటంతో పందుల బెడద తీవ్రంగా వుందని గిరిజనులు తమ దృష్టికి తెచ్చినట్లు ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో పంచాయతీ నుండి నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని ఖాతరు చేయకుండా మరలా పందుల్ని అదే ప్రాంతంలో విడిచిపెడుతూ ప్రశ్నించిన గిరిజనులపై వారు దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు. ఈ విషయమై ఎంపిడివోకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ విలేకర్లకు తెలిపారు.

## కాపులు అధికంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెంటే ఉన్నారు



**కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** కాపులు అధికంగా 80 శాతం మంది కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెంటే వున్నారని, వైసిపి పాలనలోనే కాపులకు న్యాయం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు నేతలు తెలిపారు. కావలి పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాపు నేతలు మాట్లాడారు. కులాలను అడ్డంపెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవడం మంచి పద్ధతి కాదని ఎయంసి మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లను పరోక్షంగా హెచ్చరించారు. కాపు నేతలు స్వర్గీయ వంగవీటి మోహనరంగా, ముద్రగడ పద్మనాభం విషయంలో టిడిపి పార్టీ వ్యవహరించిన తీరును గుర్తు చేశారు. వైసిపి పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో ఏడు మంది కాపులకు మంత్రి పదవులు లభించి చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. వ్యక్తిగత లబ్ది కోసం, రాజకీయ లబ్ది కోసం కాపు సామాజిక వర్గం మధ్య చిచ్చులు పెట్టాలనుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరికలు చేశారు. నాయకుడు ప్రజల్లో నుంచి రావాలి కాని కులాలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేయాలంటే కుదరదన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అందరిని అక్కున చేర్చుకుంటున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికి అందించే విధంగా చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించి ఎక్కడ మంత్రి అవుతాడోనన్న అక్కసుతో, కక్షతో బురదచల్లాలని చూడడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మలిశెట్టి వెంకటేశ్వర్లకు ఉన్నట్టుండి కాపులపై ప్రేమ చూపించడం కారణమేమిటో అర్ధం కావడం లేదన్నారు. కాపు కులానికి చెందిన మెగా హీరోలకు ఒక్క ఫెక్సీ కూడా కట్టలేదని తెలిపారు. కాపులకు టిడిపి ప్రభుత్వంలో న్యాయం కాని సాయం కానీ జరిగిందా అని ప్రశ్నించారు. వైసిపిలో వున్న కాపు నేతలకు పదవులు ఇవ్వలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. కాపు నేతలు పలావు పొట్లాల కోసం, మద్యం కోసం, పదవుల కోసం లేరని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెంటే నీతి నిజాయితీతో వుంటారని తెలిపారు. ఇప్పటికైనా మలిశెట్టి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరికలు చేశారు. కాపు సంఘం కావలి నియోజకవర్గ అధ్యక్షులు బందారు మహే ష్‌నాయుడు, కాపు నేతలు దామిశెట్టి సుధీర్‌నాయుడు, మండలి కృష్ణారావు, సాయికుమార్, తూపిలి పెంచలయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, సుంకే మాల్యాద్రి, బీమా రంగారావు, నున్నా మురళి, కాపు నేతలు పాల్గొని మాట్లాడారు.

## లక్ష్మమ్మను పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ షెల్టర్ శ్రీరామపురం గ్రామానికి చెందిన కుమారి లక్ష్మమ్మ అనారోగ్యంతో నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం వైద్యశాలకు వెళ్లి ఆమెను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట టిడిపి నాయకులు వాయిల కనకయ్య, వినోద్, లక్ష్మయ్య, రామచంద్రయ్య, దశరధరామయ్య తదితరులు వున్నారు.

## ఈ నెల 30న విశ్వరూప పాదయాత్రను విజయవంతం చేయండి



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీ విజయవాడలో నిర్వహించ తల పెట్టిన విశ్వరూప పాదయాత్ర ,అవగాహన సదస్సులను విజయ వంతం చేయాల్సిందిగా ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాకయ వాసుదేవరావు పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు నగరంలోని కొండాయపాళెం గేటు సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై అక్టోబర్ 4వ తేది నుండి నవంబరు 4 వరకు జరిగే విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఈ నెల 30వ తేదిన విజయవాడ కేంద్రంగా నిర్వహించనున్న రాష్ట్ర సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా కన్వీనర్ గోసాల సుధాకర్ మాదిగ, జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పీ కోకన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్‌పీ నాయకులు తుళ్ళూరు శేషయ్య మాదిగ, మహిళా ఇన్‌చార్జ్ గేరా జానకి మాల, గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ, ఎంఎస్‌పీ నాయకులు సోంపల్లి హజరత్ మాదిగ, తిరుపతి పెంచలయ్య, రొకరొకల మురళి మాదిగ, కె.మణి, మహిళా నేతలు జి.కుమారి, మమత తదితరులు పాల్గొన్నారు.

## అటవీభూముల్లో తవ్వకాలు- మంత్రి అనుచరులమంటూ హల్చల్



**సైదాపురం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త** అటవీ భూముల్లోకి ప్రవేశించి అక్రమంగా యంత్రాల సాయంతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ ఓ మంత్రి అనుచరులమంటూ కొంత మంది వ్యక్తులు ఆ ప్రాంతమంతా హల్చల్ చేయడంతో సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తవ్వకాలు సాగిస్తున్న వాహనంపై దాడులు నిర్వహించి జేసీబీని స్వాధీన పరుచుకున్న సంఘటన మండలంలోని తోకలపూడి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నెల్లూరు అటవీశాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి మాట్లాడుతూ మండల పరిధిలోని తోకలపూడి గ్రామంలో ఉన్న అటవీప్రాంతంలోకి కొందరు వ్యక్తులు మంత్రి అనుచరులమంటూ యంత్రాల సహాయంతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి గురువారం తెల్లవారుజామున దాడులు నిర్వహించి జేసీబీ మిషన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కొంతమంది అక్రమదారులు తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ జిల్లాకు చెందిన ఓ మంత్రి అను చరులమని, మండలంలో ఎవరైనా హల్చల్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. అక్రమ దారులకు మంత్రి సపోర్టు చేయడంలేదని, ఈ విషయమై పూర్తిగా ఖండిస్తున్నామని తెలి పారు. మంత్రి పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎఫ్ఎస్ఓ అమీనయ్య, ఫారెస్ట్ బీట్ అధికారులు రవిశేఖర్, విజయకుమార్, గిరిజాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్‌కు పది వేలు ఆర్థిక సహాయం చేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, సెప్టెంబరు 28 ప్రభా తవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వ ర్యంలో కావలి రవి నర్సింగ్ హోమ్‌లో గురువారం స్థానిక తుఫాన్‌నగర్‌కు చెం దిన నిరుపేద మహిళ షేక్ షబీనా నా లుగేళ్ల కుమారుడు షేక్ తాహీర్ హుస్సే న్‌కు హైడ్రో సెల్ ఆపరేషన్ నిమిత్తం సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ చేతుల మీదుగా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే శారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద మహిళ షబీనా కుమారుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిపారు. ఆమె భర్తను కొన్ని నెలల క్రితం కోల్పోవడం జరిగిందని తెలిపారు. కుమారుడు బాధను చూసి తట్టుకోలేక సంయుక్త సేవా సంస్థను ఆశ్రయించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి 10 వేల రూపాయలు అందజేయడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా షబీనా సంయుక్త సేవా సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె. ఖాదర్‌బాషా,సంయుక్త సేవా సంస్థ గౌరవాధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదానం కులమతాలకు అతీతమైన సేవా కార్యక్రమం



**కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** స్వచ్ఛంద రక్తదానం కుల మతాలకు అతీతమైన సేవా కార్యక్రమమని వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీ సంస్థ అధ్యక్షులు మొగల్ సలీంబేగ్ తెలిపారు. మిలాద్ ఉన్ నబీ (మహమ్మద్ ప్రవక్త జనదినం) సందర్భంగా కావలి తుఫాన్‌నగర్‌లోని సుల్తానే మదీనా మసీద్‌లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోవిడ్-19 ప్రభావం ఎక్కువై రక్త కొరత ఏర్పడిన పరిస్థితులలో 2021 సంవత్సరంలో తుఫాన్‌నగర్ మసీదులో ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. అప్పటి నుండి ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ప్రసవించే తల్లులు, రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు, అత్యవసర వైద్య చికిత్స పొందే వారు, ఇతరులు ఎవరైనా రక్తకొరత కారణంగా ఇబ్బంది పడకుండా వుండేందుకు తాము రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మసీద్ కమిటీ పెద్దలు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పిల్లలు సైతం వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి శిబిరానికి తీసుకువచ్చారన్నారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు షేక్ ముజీబ్, వాసిమ్ అక్రమ్, షాజహాన్, దస్తగిరి,కాలేషా, వార్డు ఇన్‌చార్జ్ అబ్దుల్లా,గౌస్ అహ్మద్, షాలు, రషీద్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు నయీమ్, పద్మావతి, శేషమ్మ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలన జనసేనతోనే సాధ్యం



**కావలి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** అవినీతి రహిత పాలన జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందని జనసేన పార్టీ నాయకులు యం.వి.సిద్దు తెలిపారు. సిద్దు ఆధ్వర్యంలో కావలి పట్టణ 12వ వార్డులో గురువారం జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికలలో పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా, ప్రభుత్వ భూముల కబ్జాలు, అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ, ప్రజల ఆస్తులను అడ్డగోలుగా అవినీతి చేసి దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధిలో కావలి నియోజకవర్గం అట్టడుగున వుందన్నారు. నీటి సమస్యతో కావలి పట్టణ ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి, విద్యార్థి నాయకులు విజయ్, యువజన నాయకులు నాయబ్, పుల్లయ్య, సన్ని, చిన్నా, సాయి, దగదర్తి మండల నాయకులు ఆనంద్, అల్లూరు మండల నాయకులు బ్రహ్మయ్య, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలిలో మహ్మద్ ప్రవక్త జన్మదినానికి భారీ ర్యాలీ

**కావలి రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** ప్రపంచ సత్య సందేశములతో సుఖండము చేసిన ఇస్లాం మతాన్ని స్థాపించి కొత్త ఊపిరిలు ఊదిన మహామనిషి మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా గురువారం కావలి పట్టణంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. కావలి జెండాచెట్టు వద్ద నుండి ట్రంకురోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు, అక్కడి నుండి తిరిగి జెండా చెట్టు సెంటర్ వరకు భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన కావలి పట్టణ ప్రజల్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఎంతో ఉపయోగకరమని, వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామ పంచాయతీలో గురువారం ఈ నెల 30వ తేది నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వలంటీర్, ఏఎన్ఎం యాప్‌లో సర్వే కూడా పూర్తిచేయడం జరిగిందన్నారు. అటువంటి వారందరినీ 30వ తేది జరిగే కార్యక్రమానికి వలంటీర్లు తీసుకువచ్చి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఇంటికే వైద్య సేవలు అందుతున్నాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కూడా ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ శిబిరంలో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, మరో ఇద్దరు జనరల్ ఫిజీషియన్లు ఉంటారని, ఇటువంటి మంచి కార్యక్రమాన్ని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఈ ప్రాంతంలో చేపట్టనున్న ఈ పథకం ఏర్పాట్లును గ్రామ సర్పంచ్ రమణారెడ్డితో కలిసి అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది, ఆశాలు ఉన్నారు.

## వెనక్కి నడుస్తూ నిరసన ..చేతకాని దద్దమ్మ జగన్



**నెల్లూరు సెప్టెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతకానితనంతో రాష్ట్రమే తిరోగమనంలో పడిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వీఆర్సీ సెంటర్ నుండి గాంధీబొమ్మ కూడలి వరకు వెనక్కి నడుస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చేతకాని పరిపాలనతో రాజకీయంగా చంద్రబాబుని ఎదుర్కొనే దమ్ము లేక జగన్ ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని విమర్శించాడు. సీనియర్ టీడీపీ నేతలతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని సందర్శించామని అక్కడ ఎలాంటి అవినీతి కనిపించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుని సీఎం చేసి, జగన్‌ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు సర్వసభ్య సమావేశం



**సంగం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** సంగం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ గోపి అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. అనంతరం తహసిల్దారు నాగరాజు మాట్లాడుతు రేషన్‌కార్డు, ఆదార్‌కార్డులో తప్పులు ఉన్నా,ఒకరి నెంబర్ మరోకరికి పడినా తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. ఇలా ఉంటే సంక్షేమపథకాలకు అర్హులు కారని తెలియజేశారు. ప్రజలకోసం అధికారులు పనిచేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమపథకాలు అందకపోతే సంబంధిత శాఖ అధికారులకు వెంటనే తెలియజేయాలని ఆయన సూచించారు. మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు గ్రామాలలో ఉన్న సమస్యలు తెలియజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు,ప్రజాప్రతినిదులు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి రావుల లక్ష్మీ,ఉపాధ్యాక్షురాలు ఇందిరమ్మ,వైసిపి నాయకులు రఘునాదరెడ్డి ఇఒపిఆర్‌డి రమేష్‌బాబు, హౌసింగ్ ఏఇ కరిముల్లా ఎంఇఒ , పలుశాఖల అదికారులు పాల్గోన్నారు.

## అసమానతలను రూపుమాపటమే తమ వేదిక ధ్యేయం



**నెల్లూరు,సెప్టెంబరు28 ప్రభాతవార్త-విద్య** సమాజంలోని, అసమానతలు, దురాచారాలు, అన్యాయాలను రూపు మామటమే తమ వేదిక ధ్యేయమని సామాజిక సమరసత్త వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోదూరు సత్యం తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నూతన సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయులను స్మరిస్తూ సమరసత్త సమేళ్లనాన్ని అక్టోబర్8న శ్రీభగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనంలో సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు కృషిచేసిన సంఘ సంస్కర్తలు శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి, శ్రీ మళయాల స్వామి, పొనకా కనకమ్మ, వెన్నెలకంటి రాఘవయ్య, ఏనుగు పట్టాభిరామిరెడ్డి, బాలకృష్ణ రెడ్డి, పొట్టి శ్రీరాములు, సుంకు చంగల్వారాయశెట్టి, తదితరులన స్మరించుకోవటం జరుగుతుందన్నారు. వారి ఆశయసాధనకోసం తాము కూడా పాటుపడతాన్నారు. నెల్లూరు,ప్రకాశం, చిత్తూరు, జిల్లాల్లోని ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. అనంతరం సమేళ్లనానికి సంభందించిన గోడ ప్రత్తులను ఆవిష్కరించారు.సంద్ర ప్రభుత్వ న్యాయవాది డి.రాజేంద్ర,జయప్రద, ముప్పిరాళ్ల సుబ్రహ్మణ్యం, జయప్రకాష్, మోవిడి శ్రీని వాసులు, వేశవరామ్, డాక్టర్ సతీష్, పూడి రవి, వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి గోళ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**అనుమసముద్రంపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:**మహ్మద్‌ప్రవక్త జన్మదినమైన ఈద్-ఎ-మిలాద్-ఉన్‌నబీ సందర్భంగా గురువారం మండలంలోని అనుమసముద్రంలో ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తొలుత స్థానిక ముస్తపాష దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం జులుస్(జెండా)ను ఊరేగింపుగా తీసుకొని ఏఎస్‌పేట నగరఖాన దర్గా సెంటర్‌మీదుగా తిప్పపైన ఉన్న బురుజు మీద ఉంచి ప్రార్ధనిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మహ్మద్‌ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లం వారి జీవితం ప్రేమ, సైభ్రాతృత్వం మానవాళికిఎంతో స్ఫూర్తిదాయకమైనవని , మనం మన తోటిప్రజలకు విశ్వాసం, శ్రద్ధ, నమ్మకం, కరుణతో సేచేసినప్పుడు మహ్మద్ ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని పవిత్రమైన మహ్మద్ ప్రవక్త దయ, కరుణ, బోధనలను ఈరోజు మనకు గుర్తు చేస్తుందని స్థానిక మత పెద్దలు కొనియాడారు. అక్కడకు వచ్చిన 500మందికి ముస్లిం యువతి యువకలకు అల్పాహారవిందును ఏర్పాటు చేశారు.

## రాష్ట్రస్థాయి చెస్‌పోటీలకు ఎంపికైన ఆర్ఎన్ఆర్ విద్యార్థి



**నెల్లూరు,సెప్టెంబరు28 ప్రభాతవార్త-విద్య** ఉమ్మడి నెల్లూరుజిల్లా చిల్లకూరు గురుకుల పాఠశాలలో నిర్వ హించిన అండర్-19 జిల్లాస్థాయి చెస్‌పోటీల్లో నెలూ ్లరు నగరంలోని ఆర్ఎన్ఆర్ కళాశాలలో ఇంటర్ ప్ర థమ సంవత్సరం చదువుతున్న ఎం.రవితేజేశ్వర్‌రెడ్డి ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి ప్రథమబహుమతిని సొంతం చేసుకోవటంతోటూ జిల్లా చెస్ పోటీలకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఎన్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ చింతా రవీ ంద్ర నాథ్‌రెడ్డి పోటీలకు పంపికైన రవితేజేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.